भारत सरकार GOVERNMENT OF INDIA · शिक्षा मंत्रालय MINISTRY OF EDUCATION

కాశీ తమిళ సంగమం 5.0 · తిరుక్కురళ్ పయిల్వోం

# విద్యపై పది కురళ్ళు

அதிகாரம் 40 · கல்வி · Chapter 40 · Learning (Kalvi)

391 **கற்க கசடறக் கற்பவை கற்றபின்**
**நிற்க அதற்குத் தக.**

నేర్చుకోవలసిన వాటిని క్షుణ్ణంగా అంటే దోషరహితంగా నేర్చుకోవాలి
నేర్చుకొన్న తరువాత ఆ విద్యకు అనుగుణంగా నడుచుకోవాలి

392 **எண்ணென்ப ஏனை எழுத்தென்ப இவ்விரண்டும்**
**கண்ணென்ப வாழும் உயிர்க்கு.**

అంకెలు, అక్షరాలు అనే జ్ఞాన నేత్రాలు కలిగినవారే ప్రాణమున్నవారుగా పరిగణింపబడుతారు

393 **கண்ணுடையர் என்பவர் கற்றோர் முகத்திரண்டு**
**புண்ணுடையர் கல்லா தவர்.**

విద్యావంతుడు మాత్రమే కళ్లున్నవాడని గౌరవంగా చెబుతారు
విద్యావిహీనుడికి కళ్లున్నప్పటికీ అవి పుళ్లుగానే భావింపబడుతాయి

394 **உவப்பத் தலைக்கூடி உள்ளப் பிரிதல்**
**அனைத்தே புலவர் தொழில்.**

సంతోషం పొంగులు వారుతుండగా కలసి మెలసి యుండడం
ఇక వీరిని ఎప్పుడు చూడగలమో కదా! అని హృదయావేదన చెందడం పండితుల స్వభావం

395 **உடையார்முன் இல்லார்போல் ஏக்கற்றுங் கற்றார்**
**கடையரே கல்லா தவர்.**

ధనవంతుల ముందు యాచకులు దీనంగా నిలబడియున్నట్లు పండితుల ముందు నిలబడి విద్యను అభ్యసించాలి
విద్యావిహీనులు నీచమానవులుగానే పరిగణింపబడతారు

396 **தொட்டனைத் தூறும் மணற்கேணி மாந்தர்க்குக்**
**கற்றனைத் தூறும் அறிவு.**

తవ్వగా తవ్వగా ఊటనీరు లభించినట్లు చదవగా చదవగా జ్ఞానం వృద్ధి చెందుతుంటుంది

397 **யாதானும் நாடாமால் ஊராமால் என்னொருவன்**
**சாந்துணையுங் கல்லாத வாறு.**

పండితులకు అన్ని దేశాల్లోనూ
అన్ని గ్రామాల్లోనూ గౌరవమున్నపుడు ఒకడు చనిపోయేంత వరకు చదవకుండా ఎందుకు కాలాన్ని వ్యర్థం చేస్తున్నాడోకదా!

398 **ஒருமைக்கண் தான்கற்ற கல்வி ஒருவற்கு**
**எழுமையும் ஏமாப் புடைத்து.**

ఒక జన్మలో నేర్చుకున్న విద్య అతనికి ఆ జన్మకు మాత్రమేకాక ఏడేడు జన్మలకూ శుభాలను కలిగిస్తుంది

399 **தாமின் புறுவது உலகின் புறக்கண்டு**
**காமுறுவர் கற்றறிந் தார்.**

తమకు ఆనందమిచ్చే విద్య ప్రపంచానికంతా ఆనందమివ్వడం చూసి పండితులు మళ్లీ మళ్లీ పెక్కు విద్యలు అభ్యసించాలని కోరుకుంటారు.

400 **கேடில் விழுச்செல்வம் கல்வி யொருவற்கு**
**மாடல்ல மற்றை யவை.**

విద్య ఒక్కటే అక్షీణమైన సంపద
దానితో ఉపమించదగిన సంపద వేరేదీ లేదు.

**కాశీ తమిళ సంగమం 5.0** · తిరుక్కురళ్ పయిల్వోం
విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
కేంద్రీయ ప్రాచీన తమిళ సంస్థ (CICT), చెన్నై
అనువాదాలు © కేంద్రీయ ప్రాచీన తమిళ సంస్థ, చెన్నై · CC BY 4.0

kts.cict.in